క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అద్దంకి రూరల్: ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఇరువురికి గాయాలయ్యాయి. ఈఘటన సోమవారం మండలంలోని తిమ్మాయపాలెం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. ముండ్లమూరు మండలం పులిపాడు తండాకు చెందిన బాణావత్ మంత్రునాయక్, భార్య వాగిబాయి, కుమారుడు శేఖర్‌ను అద్దంకిలోని పాఠశాలలో చేర్పించేందుకు ముగ్గురు కలసి బైకుమీద అద్దంకి వస్తున్నారు. మార్గమధ్యంలోని గ్రామ సమీపంలోని ఇటుకబట్టీల వద్దకు రాగానే ఎదురుగా టీవీఎస్ మోపెడ్‌పై వస్తున్న మేరదమెట్ల అంజయ్య ఢీకొట్టాడు. ఈఘటనలో బైకు మీదనున్న వాగిబాయి, శేఖర్‌కు టీవీఎస్ మోపెడ్ నడుపుతున్న అంజయ్య గాయాలపాలయ్యారు. స్థానికుల సమాచారంతో 108 వాహనం చేరుకుని క్షతగాత్రులను అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

రాజకీయ అజ్ఞాని పవన్ కళ్యాణ్

జే.పంగులూరు: సొంత నిర్ణయమే తీసుకోలేని రాజకీయ అజ్ఞాని అయిన పవన్ కళ్యాణ్ అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు విమర్శించారు. మండల పరిధిలోని పంగులూరు గ్రామంలో సోమవారం మండల కన్వీనర్ ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా విరామ సమయాల్లో చంద్రబాబు దగ్గర ప్యాకేజీ తీసుకొని ఆయన సలహాలు సూచనలు మేరకు ఎక్కడ సభలు నిర్వహించాలి.. ఏం మాట్లాడాలనేది కూడా సొంత నిర్ణయం తీసుకునే సత్తాలేని పవన్ కళ్యాణ్ అని అన్నాడు. శ్రీవారికి మహా భక్తుడైన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి గురించి పవన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇకనైన నోరు అదుపులో పెట్టుకోవాలని ఆయన సూచించాడు.

అనుమతించిన విత్తనాలనే విక్రయించాలి



దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏడీఏ ధన్‌రాజ్

అద్దంకి: అనుమతి కలిగిన విత్తనాలనే దుకాణాల్లో విక్రయించాలని ఏడీఏ ధన్‌రాజ్ అన్నారు. ఆయన సోమవారం మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణతో కలసి పట్టణంలోని విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులకు విత్తనాలు విక్రయించే సమయంలో దుకాణదారులు బిల్‌లో లాట్ నంబర్, కంపెనీ పేరు, విత్తన రకం తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చీటింగ్ కేసులు నమోదు చేస్తామని, లైసెన్స్ రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు.

30న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చీరాల: మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఈనెల 30న శుక్రవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, కో–ఆప్షన్ సభ్యులు, సంబంధిత అధికారులు తప్పక హాజరుకావాలన్నారు.

సొసైటీ భూములకు పట్టాలివ్వాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న శ్రీనివాసరావు

చినగంజాం: ప్రభుత్వం 1954కు ముందు ఇచ్చిన భూములకు రైతువారీగా పట్టాలు ఇవ్వాలని బాపట్ల జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ సభ్యులు కట్టా శ్రీనివాసరావు సోమవారం మండల తహశీల్దార్ పీ పార్వతికి వినతి పత్రం అందజేశారు. చినగంజాం అంబేడ్కర్ నగర్‌కు చెందిన ప్రజలకు 1923లో ప్రభుత్వం 107 ఎకరాలు 79 సెంట్ల భూమి భూమికి 1412 నంబర్ రైతువారీ ఉమ్మడి పట్టా ఇచ్చిందని దానిలో 170 మంది సభ్యులు కలిసి 1924లో ఆది ఆంధ్ర కోఆపరేటివ్ సంఘంగా ఏర్పడి జే నంబర్ 533గా రిజిస్ట్రేషన్ అయిందని, దాని ఫలసాయంతో అందరూ సమానభాగాలు పంచుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆయన వివరించారు. ఆ భూమికి సంబంధించి రిజిస్టర్ నందు నమోదైన సొసైటీ సర్వే నంబర్‌లు తొలగించి రైతువారి వ్యక్తిగత పట్టాలు ఇప్పించేందుకు న్యాయం చేయాల్సిందిగా ఆయన కోరారు.

నైపుణ్య శిక్షణ శిబిరం ప్రారంభం

అద్దంకి: పట్టణంలోని కట్టా రామకోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ మోహనరావు కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్ సెంటర్‌ను ప్రారంభించారు. కళాశాల ఆంగ్ల విభాగం, కెరీర్ గైడెన్స్ ఆధ్వర్యంలో సెంటర్ నడుస్తుందన్నారు. ఆసక్తి కలిగిన అద్దంకి పరిసర గ్రామాలకు చెందిన వారు ఆయా కోర్సుల్లో తర్ఫీదు పొందవచ్చన్నారు. షర్మిలా రాణి, నాక్ కోఆర్డినేటర్ దాస్, కెరీర్ గైడెన్స్ సమన్వయకర్త డాక్టర్ పీవీ హేమలత పాల్గొన్నారు.



అద్దంకి: ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు, విద్యార్థులు



కారంచేడులో అవగాహన ర్యాలీ..



చీరాల: పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న టూటౌన్ సీఐ, సిబ్బంది

మాదకద్రవ్యాలతో ఆరోగ్యం నాశనం

- అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినం
- ర్యాలీలు చేసిన పోలీసులు, విద్యార్థులు



స్వర్ణలో ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు, విద్యార్థులు

చీరాల: మాదకద్రవ్యాలతో ఆరోగ్యానికి హానికరమని సీఐ సోమశేఖర్ పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా చీరాల టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు, ఎన్‌సీసీ క్యాడెట్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జీవితం అమూల్యమైనదని, వ్యసనాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ వాడినా, అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి వాడకం, ఇతర మాదకద్రవ్యాల గురించి ఎలాంటి సమాచారం అయిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. 14500, 100 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. ప్రజలందరూ డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలని ఆయన కోరారు. 'డ్రగ్స్ వాడొద్దు–జీవితాన్ని నాశనం చేసుకోవద్దంటూ' నినాదాలు చేశారు.

మాదకద్రవ్యాలతో ప్రమాదం..

మేదరమెట్ల/జే.పంగులూరు/బల్లికురవ/అద్దంకి/అద్దంకి రూరల్: మాదక ద్రవ్యాల వినియోగం వలన ఎన్నో అనర్థాలు ఏర్పడతాయని అలాంటి వాటికి దూరంగా ఉండాలని కొరిశపాడు, మేదరమెట్ల ఎస్సైలు జీవీ.చౌదరి, పీ.నాగశివారెడ్డి సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల సెంటర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిషేధిత పొగాకు ఉత్పత్తులను వినియోగంచడం ప్రమాదకరమని, అనుమతులు లేని పొగాకు ఉత్పత్తులు విక్రయించడం నేరమని ఎస్సైలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సెంటరులో మానవహారాన్ని ఏర్పాటు చేశారు.

■ ముప్పవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం–మాదక ద్రవ్యాలు సమాజంలో అరికడదాం, మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి అవగాహన ఏర్పాటు చేసి యువతను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

■ మాదక ద్రవ్యాల వాడకంతో ముప్పు కలుగుతుందని సీఐ ఉమేశ్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ఎయిడ్స్ నియంత్రణ మండలి అద్దంకి పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులతో అవగాహనర్యాలీ నిర్వహించారు. ఐసీటీసీ కౌన్సిలర్ రమేశ్, పీ శ్రీనివాసరావు, రాఘవ, కరుణ, పీఈటీలు పాల్గొన్నారు.

■ మనిషి జీవితం అమూల్యమైనది. వ్యసనాల బారినడి జీవితాన్ని నాశం చేసుకోవద్దని ఎస్సై వీ. వేమన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బల్లికురలో ర్యాలీ నిర్వహించారు. జూనియర్ కళాశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో భవిష్యత్ అంధకారం..

చినగంజాం/మార్టూరు/యద్దనపూడి/కారంచేడు: 'మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి.. మీ బంగారు భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోండి' అనే నినాదంతో కారంచేడు ఎస్సై జీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక హైస్కూల్ సెంటర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ వైఎస్సార్ సెంటర్ మెయిన్ రోడ్డులో అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎంవీ సుబ్బారావు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలకు జీవితాలను బలి చేసుకోవద్దని ఇంకొల్లు సీఐ వీ సూర్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ఇంకొల్లు సీఐ వీ సూర్యనారాయణ, ఎస్సై ఎస్‌కే నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో ఇంకొల్లులో ర్యాలీ, మానవహారం, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మార్టూరు సీఐ ఎస్కే టీ ఫిరోజ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పర్చూరులో ర్యాలీ నిర్వహించారు. బొమ్మల సెంటర్‌లో మానవహారం ఏర్పడి, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. సెబ్ ఎస్ఐ శివరాం ప్రసాద్, ఏఎస్ఐ కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

వేటపాలెం: డ్రగ్స్ రహిత సమాజం యువత వల్లే సాధ్యపడుతుందని రూరల్ సీఐ మల్లికార్జునరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల నుంచి ర్యాలీ బయలుదేరి సెంటర్ వరకు సాగింది. కార్యక్రమంలో ఎస్సై జీ సురేష్, ప్రిన్సిపాల్ పి బాలసుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

చీరాల రూరల్: మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం అవుతాయని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ నిషాద్ నాజ్ అన్నారు. ఇంటర్నేషనల్ యాంటి డ్రగ్స్ డేని పురస్కరించుకుని కోర్టు భవన సముదాయంలో అవగాహన సదస్సు నిర్వహించారు.



జే.పంగులూరులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్సై తిరుపతిరావు



మేదరమెట్లలో మానవహారాన్ని ఏర్పాటు చేసిన పోలీసులు



బల్లికురవలో ర్యాలీ..



వేటపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐ మల్లికార్జునరావు సిబ్బంది, విద్యార్థులు



ఇంకొల్లులో మానవహారం నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



లబ్ధిదారులతో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

- ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

మేదరమెట్ల: రాష్ట్రంలోని పేదలందరూ ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన చైతన్యను స్థానిక నాయకులు పూలమాలలతో సాదరంగా ఆహ్వానించారు. ఇంటింటికీ వెళ్లిన కృష్ణచైతన్య ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలకు చెందిన బుక్‌లెట్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, ఎంపీడీవో సురేష్‌బాబు, సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ, నాయకులు, వార్డు మెంబర్లు, మండలంలోని పార్టీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ సబ్సిడీ రుణాలు



అధికారులు, వీఓఏలతో మాట్లాడుతున్న ఎంపీపీ అంకమ్మరెడ్డి

చినగంజాం: లబ్ధిదారుల ఎంపికలో సిఫారసులు పాటించకుండా అర్హులైన వారందరికీ సబ్సిడీ రుణాలు అందజేయాలని ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మండల పరిషత్ అధికారులు, గ్రామ సమాఖ్య లీడర్‌లతో సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ కేపీ ద్వారా రుణాలు తీసుకుంటూ వాటిని సక్రమంగా చెల్లిస్తూ ఉన్న గ్రూపులలో లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే స్వరూపరాణి, ఏపీఎం అంజిబాబు, సీసీ చిన్నారావు, వీఓఏలు మరుప్రోలు పద్మావతి, వల్లభుని మరియమ్మ, వీ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో అద్దంకి పట్టణం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎస్తేరమ్మ

అద్దంకి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పట్టణంలో అభివృద్ధి పథంలో నడుస్తోందని మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ అన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సోమవారం చైర్‌పర్సన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 24 అంశాల అంజెడాను సీనియర్ అసిస్టెంట్ అర్జునరావు చదవి వినిపించగా కౌన్సిల్ ఆమోదం తెలపడంతో అన్ని అంశాలను ఆమోదిస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. కార్యాలయ మెటీరియల్, స్టేషనరీ, కార్యాలయం పైన వీడియో కాన్ఫరెన్స్ హాల్ నిర్మాణం, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరు చేసిన వివిధ వార్డుల్లో సీసీ రహదారులు, సీసీ డ్రైనుల నిర్మాణానికి కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. సమావేశంలో వైస్ చైర్మన్లు దేశు పద్మేశ్, కే అనంతలక్ష్మి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కమిషనర్ శ్రీనివాసులు, మేనేజర్ శ్రీదేవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ క్లబ్‌లకు అవార్డులు



పురస్కారాలు అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

పర్చూరు (చినగంజాం): నియోజకవర్గంలోని రోటరీ క్లబ్‌లకు అవార్డులు లభించాయి. రోటరీ క్లబ్ జిల్లా కార్యవర్గం గుంటూరు కన్వెన్షన్‌లో ఆదివారం రాత్రి అవార్డ్స్ నైట్ కార్యక్రమం నిర్వహించారు. గత సంవత్సర కాలంలో పర్చూరు రోటరీ క్లబ్ చేసిన సేవలను గుర్తిస్తూ మొత్తం 32 సేవా పురస్కారాలు అందజేశారు. ఆంధ్ర రీజన్‌లో పర్చూరు రోటరీ క్లబ్ ఉత్తమ క్లబ్ గాను, ఉత్తమ ప్రెసిడెంట్‌గా నాగభైరవ శ్రీనివాసరావుని ప్రకటిస్తూ అభినందనలు తెలిపారు. రోటరీ సీనియర్ సభ్యుడు కొల్లా శివరామకృష్ణ ప్రసాద్ సేవలకు రోటరీ ఇంటర్నేషనల్ సంస్థ ఎవెన్యూస్ ఆఫ్ సర్వీస్ అవార్డుతో సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ నుండి 45 మంది సభ్యులు హాజరయ్యారు.

మార్టూరు: మార్టూరు రోటరీ క్లబ్ 30 కి పైగా అవార్డులు దక్కించుకోవటం విశేషం. రోటరీ 3150 జిల్లా గవర్నర్, అవార్డుల కమిటీ కన్వీనర్ లంకా రఘురామరెడ్డిల చేతుల మీదుగా మార్టూరు రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొర్రపాటి కాజారావు, కుర్రా వెంకటరామయ్యలు తమ బృందం కలిసి అవార్డులు అందుకున్నారు.

చీరాల అర్బన్: చీరాల రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఐ.బాబూరావుకు పెద్ద క్లబ్‌లలో ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు, మెగాస్టార్ క్లబ్ ఆఫ్ ది ఇయర్ అవార్డులతో పాటు 18 ఉత్తమ సేవా పురస్కారాలను పొందారు. క్లబ్ సభ్యులు బాలవెంకటేశ్వరరావు, సుభాషిణి, గుర్రం రాఘవరావు, డివి సురేష్, శంకరరెడ్డి, వంగర పూర్ణచంద్రరావు, ఆలపాటి మధుసూదనరావు, రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

పర్చూరు (చినగంజాం): ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పర్చూరు బీఏఆర్ అండ్ టీఏ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఆవరణలో స్కిల్ హబ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు కళాశాల కరస్పాండెంట్ కృష్ణంశెట్టి రమేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు జిల్లాలో వనరుల డిమాండ్ ఆధారంగా డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, సీయింగ్ మిషన్ ఆపరేటర్ కోర్సులను మూడు నెలలు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. 18 నుంచి 30 ఏళ్లలోపు యువతీ, యువకులు 30వతేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఈదర చింపారెడ్డి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు స్కిల్ హబ్ ఇన్‌చార్జ్ పీ వినోద్ కుమార్ తెలిపారు. వివరాలకు 63027 64962 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

దగ్గుబాడు సర్పంచ్‌పై రౌడీషీట్

పర్చూరు (చినగంజాం): కారంచేడు మండలం దగ్గుబాడు గ్రామానికి చెందిన సర్పంచ్ గేరా రవీంద్రనాథ్‌పై పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేశారు. విషయాన్ని కారంచేడు ఎస్సై జీ శ్రీనివాసరావు ధ్రువీకరించారు. రవీంద్రనాథ్‌పై మూడుకు మించి క్రిమినల్ కేసులు నమోదు కావడంతో ఈనెల మార్చి 5న చీరాల డీఎస్పీ శ్రీకాంత్ రౌడీషీట్ ఓపెన్ చేశారు. ఇప్పటికే ఒక కేసులో రవీంద్రనాథ్ రిమాండ్‌కు వెళ్లారు. 2013 ఏడాది నుంచి 2022 మధ్య కాలంలో రవీంద్రనాథ్‌పై ఆరు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. 2013 ఏడాదిలో దగ్గుబాడుకు చెందిన సీతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నమోదు చేసిన కేసులో రవీంద్రనాథ్ మొదటి ముద్దాయిగా ఉన్నారు. ఆ తరువాత 2021 ఏడాది అతనిపై మూడు కేసులు నమోదు కావడం గమనార్హం. అదే గ్రామానికి చెందిన గోపతోటి ప్రేమరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసిన కేసులో మొదటి ముద్దాయి కాగా బండికళ్ల గిద్యోను ఇచ్చిన కేసులో మూడో ముద్దాయిగా, కాకి అశోక్ ఇచ్చిన కేసులో ఆరో ముద్దాయిగా ఉన్నారు. 2022 ఏడాదిలో రెండు కేసులు నమోదు కాగా గేరా అనోకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసిన కేసులో ఐదో ముద్దాయిగా తన్నీరు మహాలక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించిన కేసులో మొదటి ముద్దాయిగా ఉన్నారు. ఒక వ్యక్తిపై రెండు క్రిమినల్ కేసులకు మించి నమోదైతే రౌడీ షీట్ ఓపెన్ చేయవచ్చని, రవీంద్రనాథ్‌పై ఆరు కేసులు నమోదైనందున రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రస్తుతం ఆరు కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

పాఠశాలకు పేరుతేవడం అభినందనీయం



టాపర్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం

బల్లికురవ: విద్యార్థులు కష్టపడటంతోపాటు ఇష్టపడి చదువుతూ పాఠశాలకు, గ్రామానికి మంచి పేరుతేవటం అభినందనీయమని కొప్పెరపాడు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం. పీ. శ్రీనివాసరావు అన్నారు. గతేడాది ఎన్‌ఎంఎంఎస్ పోటీ పరీక్షల్లో ర్యాంకు సాధించిన విద్యార్థులను నగదు బహుమతులు అందించారు. రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన మాదాల హేమస్రవంతి స్కాలర్‌షిప్ అందుకున్న ఆరుగురు విద్యార్థులను, పదిలో అత్యధిక మార్కులు సాధించిన జీ. రత్నబాబు, ఎం పవిత్రలను సత్కరించారు. సభలో పీఎంసీ చైర్మన్ డీ. అంజయ్య, స్థానిక నేతలు బీ. గురవయ్య, యం ముసలయ్య, జీ. జీవరత్నం పాల్గొన్నారు.

పిల్లల చదువులపై శ్రద్ధ అవసరం



చీరాలలో మాట్లాడుతున్న హెచ్‌ఎం సాల్మన్‌రాజు

చీరాల అర్బన్: పిల్లల చదువులపై తల్లిదండ్రులు దృష్టి పెట్టి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని హెచ్‌ఎం బి.సాల్మన్‌రాజు అన్నారు. సోమవారం పాఠశాలలో తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అమలు చేయడంలో తల్లిదండ్రులు పాత్ర కూడా కీలకమన్నారు. కార్యక్రమంలో పీఎంసీ అధ్యక్షురాలు డి.యాదాలమ్మ, వైస్‌చైర్మన్ సరోజిని, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కారంచేడు: ఎంఈవో ఎంపీ సత్యన్నారాయణ ఆధ్వర్యంలో మండలంలోని కుంకలమర్రు మెయిన్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. కారంచేడు ఎంఈఓ–2 మొలబంటి వెంకటేశ్వర్లు కుంకలమర్రు సీసీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు పావులూరి శ్రీనివాసరావు, సువర్ణబాబు, పీ నాగమణి, బాబూరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్‌లు, సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జే.పంగులూరు/అద్దంకి రూరల్: మండల పరిధిలోని బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్‌ఎం బంగారుకొండ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం జరిగింది. మండలంలోని అన్ని పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ ఈమని శ్రీరాములరెడ్డి పాల్గొన్నారు.

■ ధర్మవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వీ. శ్రీనివాసులు ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో జరిగిన సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నాడు నేడు ద్వారా రూపురేఖలు మార్చిందన్నారు. ఉపాధ్యాయులు వెలసిరి కపర్థి, వంగపల్లి సుబ్బారావు, చందలూరి నారాయణ, నీలిశెట్టి పార్థసారథి, సర్పంచ్ చావల కల్యాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అత్తింటి వేధింపులపై ఫిర్యాదు

మార్టూరు: అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్న విషయమై మార్టూరు పోలీస్ స్టేషన్లో సోమవారం రాత్రి కేసు నమోదయింది. ఎస్సై కే కమలాకర్ వివరాల మేరకు.. యద్దనపూడి మండలం యనమదల గ్రామానికి చెందిన పల్లపు అంకమ్మరావు అదే గ్రామానికి చెందిన వీరలక్ష్మితో పదేళ్ల క్రితం వివాహంకాగా, అప్పటి నుంచి వారు మార్టూరులో నివాసం ఉంటున్నారు. వివాహ సమయంలో వీరలక్ష్మికి ఆమె తల్లిదండ్రులు వరకట్నంగా రూ.50 వేల నగదు మూడు గ్రాముల బంగారు చెవి కమ్మలు 100 గ్రాముల వెండి వస్తువులు ఇచ్చారు. గత కొంతకాలంగా వీరలక్ష్మిని ఆమె భర్త అంకమ్మరావు తల్లిదండ్రులు పల్లపు సుబ్బాయమ్మ, గోవర్ధన్, ఆడపడుచు లక్ష్మి నలుగురు కలిసి అదనపు కట్నం తీసుకురావాలని ఆమెను శారీరకంగా మానసికంగా వేధించసాగారు. ఈ క్రమంలో బాధితురాలు వీరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుపై నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

కారంచేడు: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే అనేక సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారునికి నేరుగా సులభతరంగా అందించేలా 'జగనన్న సురక్ష' పథకంకు రూపకల్పన చేసామని ఎంపీడీఓ డీ విజయలక్ష్మి అన్నారు. సోమవారం ఆమె మండలంలోని తిమిడెదపాడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో డీటీ పీ సుశీల పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజాసమస్యలు పరిష్కరించాలని అద్దంకి మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఇస్తర్ల వెంకటరావు అన్నారు. కొటికలపూడి గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష నిర్వహణపై వలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథులకు అవగాహన కల్పించారు.